# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం
16.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)







# బాలు పాట అజరామరం

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- రవీంద్రభారతిలో బాలు విగ్రహావిష్కరణ
- సంగీతానికి ప్రాంతీయ భేదం లేదు : దుద్దిళ్ల
- నాన్న రాజకీయాలకు అతీతం: ఎస్పీ చరణ్

10





"ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన ప్రతి పాటా, ప్రతి రాగం ఒక భావ జలపాతం. ఆయన గొంతులో నవరసాలు నాట్యమాడేవి. బాలు పాట ఎంత గొప్పదో, ఆయన వ్యక్తిత్వం అంతకన్నా మధురమైంది" అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. "బాలు జీవితం సినీసంగీత చరిత్రలో ఓ మైలురాయి" అని అభివర్ణించారు. ఘంటసాల, బాలు ద్వయం తెలుగు పాటకు పట్టాభిషేకం చేశారని కీర్తించారు. తెలుగు పాటను ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టడమేకాక.. తెలుగు సంగీత ప్రపంచానికి స్వర్ణయుగం తెచ్చిన ఘనత ఆ గురుశిష్యుల సొంతమని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ది మ్యూజిక్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో సోమవారం రవీంద్ర భారతి ప్రాంగణంలో వెంకయ్యనాయుడు చేతులమీదగా పద్మవిభూషణ్, గానగంధర్వ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది.

### అందరివాడు బాలు..దుద్దిళ్ల



ఒకటి, రెండు కాదు.. 14 భాషల్లో 40వేలకుపైగా పాటలు పాడి, సంగీత ప్రపంచంలోనే రారాజుగా నిలిచిన అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచ స్థాయి ప్రతిభామూర్తిని సమున్నతంగా గౌరవించుకోవడంలో భాగంగా కళలను ప్రోత్సహించే రవీంద్రభారతి ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం బాలు విగ్రహావిష్కరణను నిర్వహిస్తోందని చెప్పారు.

# రేవంత్‌ది అసమర్థ పాలన

### కాంగ్రెస్ గల్లంతు ఖాయం

- పంచాయతీ పోరులో అధికార పార్టీకి బీటలు
- ఈ ఎన్నికల ఫలితాలు రేవంత్‌కి చెంపపెట్టు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

11



అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మ రోసారి తేల్చిచెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్ర భుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిద ర్శనమని పేర్కొన్నారు.

# ఇకపై ఇంటి నుంచే యూరియా బుకింగ్

### రబీ సీజన్ నుంచి యాప్‌లో యూరియా..

### 20వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అందుబాటులోకి

### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్, డిసెంబరు 15 :** యూరియా కోసం అన్నదాతలు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియాను ఇంటి వద్ద నుంచే మొబైల్‌లో బుక్ చేసుకునేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురానుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రబీ సీజన్ ముందస్తు ప్రణాళికపై రాష్ట్ర, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ నెల 20 నుంచి ఎరువుల మొబైల్ యాప్‌ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి రైతులకు వివరించాలని సూచించారు. పంట కోత తర్వాత అవశేషాలను కాల్చితే పర్యావరణపరంగా, భూసార పరంగా తలెత్తే నష్టాలను వివరించడానికి అవగాహన కార్యక్ర మాలను చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసా య, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు ఒక బృందంగా కలిసి పని చేయాలని కోరారు.

# పార్టీని మరింత పటిష్టం చేస్తా

### బీజేపీ జాతీయ కార్యనిర్వాహక ఉధ్యక్షుడుగా నితిన్ నబీన్



**న్యూఢిల్లీ:** బీజేపీ జాతీయ కార్యనిర్వాహక ఉధ్యక్షుడుగా నితిన్ నబీన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా తదితర పార్టీ ప్రముఖులు ఈ సందర్భంగా హాజరయ్యారు. నితిన్ నబీన్‌ను సన్మానించారు. దీనికి ముందు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నబీన్‌కు ముఖ్యమంత్రి రేఖాగుప్తా, పలువురు పార్టీ నేత లు సాదర స్వాగతం పలికారు.పార్టీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నబీన్ మాట్లాడుతూ, పార్టీని మరింత పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు కీలక బాధ్యతలు అప్పగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, తనపై నమ్మకం ఉంచిన పార్లమెంటరీ పార్టీకి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కార్య కర్తలను కలుపుకొంటూ వెళ్తానని, పూర్తి శక్తిసామ ర్థ్యాలతో సంస్థను మరింత పటిష్టం చేస్తానని, అద్భు తమైన ఫలితాల దిశగా పార్టీని నడిపించేందుకు కట్టుబడి ఉన్నానని నబీన్ చెప్పారు. సేవ, సంస్థ, అంకితభావం అనే మార్గంలో కలిసికట్టుగా ముందుకు వెళ్లి 'అభివృద్ధి భారత్' సాధించగలమనే నమ్మకం తనకు ఉందని అన్నారు.

# అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీదేవి**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**హాజరైన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీదేవి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని అర్బన్ లోకల్ బాడీల్లో అమృత్ 2.0 కింద చేపట్టిన పనుల పురోగతిపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించగా రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.అమృత్ 2.0 కింద నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ వేసే పనులను మొదలు పెట్టగా,అన్ని జిల్లాల వారీగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ.. అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.పనులను వేగంగా పూర్తి చేసేందుకు కావలసిన సామగ్రి అందుబాటులో ఉండాలని, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.జిల్లాలో అమృత్ 2.0 కింద సిరిసిల్ల నియోజకవర్గంలో రూ.100 కోట్ల నిధులతో నీటి ట్యాంకులు,పైప్ లైన్ పనులు మొదలు పెట్టారని, ఆయా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని సూచించారు.వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.13 కోట్లతో చేపట్టిన పనుల పురోగతిపెఅభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,అన్వేష్,పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్,ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

## అందోల్‌లో ఎన్నికలు ప్రశాంతం

**వాస్తవం : ఆందోల్**



రెండో విడత పంచాయతీ ఎన్నికలు అందోల్ మండలంలో ప్రశాంతంగా ముగిసాయి మండలంలో 24 గ్రామ పంచాయతీ లకు గాను 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి.ఒక పంచాయతీ ఏకగ్రీవం అయింది. ఒదులో మాసాని పల్లిలో బంటు సత్యనారాయణ టిఆర్ఎస్, నేరడి గుంట ఒగ్గు సాయికిరణ్ టిఆర్ఎస్, బ్రాహ్మణపల్లి వైదేహి టిఆర్ఎస్, కంసాన్పల్లి తెలుగు సునీత కాంగ్రెస్, పోసానిపేట్ గంట గోపాల్ కాంగ్రెస్, కొడేకల్ కలాలి లక్ష్మి, కాంగ్రెస్, అన్నా సాగర్ సింగూరు మల్లీశ్వరి( ఇండిపెండెంట్) చింతకుంట కోల నాగరాజ్ కాంగ్రెస్, కిచనపల్లి గజేందర్ గౌడ్ కాంగ్రెస్, అక్షంపల్లి సారా మధుమతి,టిఆర్ఎస్,తాడు మన్నూర్ అనిల్ రెడ్డి టిఆర్ఎస్,మనసాన్పల్లి చిన్నబోయిన రవీందర్ కాంగ్రె స్, డాకుర్ వసంత్ రెడ్డి, టిఆర్ఎస్ అల్మాయిపేట్ దుర్గ ప్రసాద్ కాంగ్రెస్, చందంపేట్ మధునాల చంద్రకళ టిఆర్ఎస్, సైబాన్ పేట్ మల్లేశం కాంగ్రెస్, కొండారెడ్డిపల్లి పూజ కాంగ్రెస్, నా దు లాపూర్ అనిత టిఆర్. ఎస్, పోతు రెడ్డిపల్లి టిఆర్ఎస్,రంజాన్ పల్లి హనుమంతు కాంగ్రెస్,రోళ్ళ పహాడ్ ముస్కూరి అంజయ్య కాంగ్రెస్, సంగుపేట్ రామచంద్ర రెడ్డి కాంగ్రెస్,ఎర్రారం తలారి యాదమ్మ టిఆర్ఎస్,తాలెల్మ గంగాధర్ సునీత కాంగ్రెస్అందోల్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో గెలిచారు.

# అన్నార్తులకు అన్నదానం

**1698వ రోజుగా అన్నదానం**
**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**
**వాస్తవం : వేములవాడ**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1698వ రోజుగా సోమవారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీగణపతి కాంప్లెక్స్,రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు,అన్నార్తులకు పండ్లు, స్వీట్లతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతలుగా పుట్టినరోజు సందర్భంగా ఇప్పపూల అజయ్ – మమత దంపతులు, వీరి కుమారులు పల్విత్ రోషన్, వైతి ఈశాన్,పెళ్లిరోజు సందర్భంగా తోట రమేష్– కల్పన దంపతులు, మనుమరాలి పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ బెజ్జంకి రవీందర్ –సులోచన దంపతులు, శాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు– స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న– సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్– జ్యోతి దంపతులు,గణాచారి మఠం శైలజ –సాంబశివు దంపతులు,దేవరాజు– ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ– శరత్ చంద్ర దంపతులు,శిరీష– సాయిచంద్ర దంపతులు, శర్వాణి– రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమంనిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. మీయొక్క పుట్టినరోజు,పెళ్లిరోజు,ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ఫోన్ నెంబర్92469 39388 కు సంప్రదించాలని, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పసుల శ్రీధర్,సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి వ్యూహాత్మక భాగస్వామ్యంతో**

## పారిశ్రామిక ప్రగతి

**శ్రీధర్ బాబును సన్మానించిన తాడూరి శ్రీమన్నారాయణ**



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

రాష్ట్ర ఐటీ,ఇండస్ట్రీస్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును సోమవారం బీసీ సామాజిక ఉద్యమకారుడు తాడూరి శ్రీమన్నారాయణ మంత్రి నివాసంలో ఘనంగా సన్మానించారు.తెలంగాణ రెజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు వ్యూహాత్మక భాగస్వామ్యం వల్ల రాష్ట్రానికి ఐదు లక్షల అరవై వేల కోట్ల పెట్టుబడులు రావడం పరిశ్రమల శాఖ మంత్రిగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన కానుకగా పేర్కొన్నారు.ప్రపంచ పారిశ్రామిక సదస్సు దావోస్‌లో జరిగిన భాగస్వామ్యంతో కూడా లక్ష అరవై వేల కోట్ల పెట్టుబడును తీసుకు రావడం రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించడం దేశంలో ఏ ఐటి మంత్రి దక్కని ఘన విజయమని ఆయన పేర్కొన్నారు.తన మంత్రి పదవి రెండు సంవత్సరాల లోనే తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడుల రాజధానిగా ప్రపంచ పటంలో ఉంచడం శ్రీధర్ బాబుకు వచ్చిన గౌరవం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదృష్టమని తాడూరు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన సెమీ కండక్టర్ పరిశ్రమ పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసేందుకు కేంద్రంతో మాట్లాడవలసిందిగా ఈ సందర్భంగా గుర్తు చేసినట్లు తాడూరు శ్రీమన్నారాయణ తెలిపారు.


**డోర్నకల్ మండలంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్**

## డాక్టర్ రామచంద్రనాయక్ పర్యటన



**డోర్నకల్ : వాస్తవం**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం మూడో విడత ఎన్నికల్లో భాగంగా డోర్నకల్ మండలం లోని అందనాలపాడు. మోదుగడ్డ తండా. గుర్రాల కుంట. గ్రామాలలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, తెలిపారు. గ్రామాలలో నిలబడ్డ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను అందనాలపాడు రాము. మోదుగడ్డ తండా అచ్చమ్మ. గుర్రాలకుంట బావాసింగ్. భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాస్ యాదవ్. కాలా రవీందర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసాగా శ్రీరామ్ లైఫ్ బీమా

వాస్తవం : తుంగతుర్తి

తుంగతుర్తిలో కొత్త శాఖ ఏర్పాటుకు హామీసోమవారం నాడు తుంగతుర్తి మండల కేంద్రంలో అభివృద్ధి అధికారి తోట్ల మంజుల సుధాకర్ నేతృత్వంలో,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్, డివిజనల్ మేనేజర్ భరత్ కుమార్ మరియు శాఖ నిర్వాహకులు భరత్ కలిసి శ్రీరామ్ లైఫ్ బీమా గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఈ బీమా గురించి ఎక్కువగా అవగాహన కల్పించి, దాని గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా, శ్రీరామ్ లైఫ్ బీమా సంస్థలో ప్రజలను చేర్పించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోరారు..శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 2005 నుండి ఇప్పటి వరకు క్లెయిమ్ నిష్పత్తి అత్యధికంగా 99 శాతం ఉందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా,15,000 రూపాయల నుండి పాలసీలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా ఏ



జెంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తుంగతుర్తిలో త్వరలో కొత్త శాఖడిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, బీమా సేవలను మరింత మందికి చేరువ చేయడానికి, త్వరలో తుంగతుర్తిలో శ్రీరామ్ లైఫ్ బీమా కొత్త శాఖ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని అభివృద్ధి అధికారి తొట్ల మంజుల సుధాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భరత్, కార్యనిర్వాహక నిర్వాహకులు మహేందర్,సీనియర్ ఆఫీసర్లైన చిర్ర నరేష్,బింగి వెంకటేశ్వర్లు,గోపగాని లింగమూర్తి, పులుసు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ఉప్రాథమిక పాఠశాలలో సోమవారం సర్దార్ వల్లభాయ్ 150 వ వర్ధంతి సందర్భంగా సోమవారం పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు మంజుల,విద్యార్థులు పాల్గొన్నారు.

## డివిజన్ పేర్ల మార్పుపై
## డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం




వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో వార్డుల డిలిమిటేషన్ సందర్భంగా విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌లో డివిజన్ నంబర్ 284 (కుత్బుల్లాపూర్),డివిజన్ నంబర్ 286 (సుచిత్ర) పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ,స్థానిక నివాసితుల తరపున కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నరసింహకి నల్ల జై శంకర్ గౌడ్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ,కుత్బుల్లాపూర్ ఒక పురాతనమైన చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రామమని,అదే పేరుతో అసెంబ్లీ నియోజకవర్గం కూడా ఉన్నదని తెలిపారు. అసలు కుత్బుల్లాపూర్ గ్రామానికి సంబంధించిన భౌగోళిక పరిధి,ప్రస్తుతం ఓటర్ల సంఖ్య ఎక్కువగా డివిజన్ నంబర్ 286 పరిధిలో ఉన్నందున,ఆ డివిజన్‌కు "కుత్బుల్లాపూర్" పేరు సరైనదని వివరించారు. అలాగే కుత్బుల్లాపూర్ గ్రామ నివాసులు తమ సంప్రదాయగ్రామ గుర్తింపును వదిలి"సుచిత్ర"అనే పేరుతో గుర్తించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



ఎమ్మెల్యే మందుల సామేలు

వాస్తవం : అడ్డగూడూరు

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గ్రామంలోని వ్యవసాయ పొలాలకు పోవడానికి మర్లపాయ, పీకల్ల (తాళ్లకు) బాటలకు నిధులు మంజూరు చేశానని, బుధవారం జరగబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వల్లంభట్ల రమాదేవి పూర్ణచందర్ రావు, వార్డ్ అభ్యర్థులు కంబాల వీరయ్య, ముత్తిలింగం,వెంకన్న,గంగరాజు,మల్లమ్మ,లక్ష్మి,సునీత, రేణుక మాజీ ఉపసర్పంచ్ గంగరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రావు,బొమ్మగాని లక్ష్మయ్య,మాజీ ఎంపీటీసీ అంజమ్మ,లింగమల్లు,బండి విజయ్,బండి నాగరాజు,మల్లయ్య,చంటి,ప్రశాంత్,సతీష్,సత్తయ్య, వీరేష్, లింగయ్య,కార్యకర్తలు,అభిమానులు,అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు

పెద్దలింగాపూర్ సర్పంచ్‌ను సత్కరించిన సీపీఎం నేతలు

వాస్తవం : ఇల్లంతకుంట

నిస్వార్థ ప్రజా సేవకు పట్టం కట్టి నిరంతరం ప్రజల కోసం పోరాడే ప్రశ్నించే గొంతుక ప్రజా ఉద్యమాల సారధి గన్నేరం వసంత –నర్సయ్యను గెలిపించిన ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామ ప్రజలకు జేజేలు తెలియజేస్తూ సర్పంచ్ గా గెలుపొందిన వారిని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుటి స్కైలాబ్ బాబు,జిల్లా పార్టీ కార్యదర్శి మూషం రమేష్,కార్యదర్శివర్గ సభ్యురాలు జవ్వాజి విమల లు సోమవారం శాలువా కప్పి సత్కరించారు. ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. రాజకీయాల కతీతంగా పక్షపాత ధోరణి లేకుండా ప్రతి గ్రామానికి ప్రజల ప్రాథమిక సౌకర్యాల కల్పనకు తోడ్పడాలని చెప్పారు. గెలిచిన సర్పంచ్ లను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్న బిజెపి కాంగ్రెస్ నేతల వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు ప్రజల ఓట్లతో గెలిచిన సర్పంచులకు కేంద్రమంత్రి బండి సంజయ్ లక్షల రూపాయలు ఆఫర్ కేటాయిస్తూ తమ పార్టీలో చేరాలని ఒత్తిడి తెస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవమానించడమేనని విమర్శించారు. పెద్ద లింగాపూర్ గ్రామ ప్రజలు ప్రశ్నించే గొంతుకను ఎంపిక చేసుకున్నారని, గ్రామంలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటంలో రంగనాయక సాగర్ కాలువ పనులు పై జరిగిన పోరాటాల్లో గన్నేరం వసంత నర్సయ్య కృషిని ప్రజలు గుర్తించారని చెప్పారు. పెద్దలింగాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలు పాలక పార్టీలు డబ్బు మద్యాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని చెప్పారు. ముష్కన్ పేట లో ఏకగ్రీవంగా ఎన్నికైన సామనపల్లి రాములును పెద్దలింగాపూర్ లో వార్డు సభ్యులుగా గెలుపొందిన అనిల్ లకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, సిపిఎం నాయకులు సామ నర్సింహారెడ్డి, రాములు, అనిల్, రచ్చ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ



వాస్తవం : ఫెర్టిలైజర్ సిటీ

గోదావరిఖని ఆదివారం.గౌతమి నగర్ హనుమాన్ టెంపుల్‌లో బండి చంద్రమౌళి నిర్వహించారు.భక్తులకు హుషారు రప్పించిన అందె సదానందం,అమ్మ రాజు, నాగండ్ల రవి కుమార్ భజన బృందం.బండి చంద్రమౌళి వాసవ్య విద్యాలయం రమేష్ నగర్ వారి నిర్వహణలో స్థానిక గౌతమి నగర్, ఆర్. ఎఫ్. సి. ఎల్. శ్రీ హనుమాన్ దేవా ఆలయం లో ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు శ్రీ అయ్యప్ప మహా పడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహా పడి పూజ వేద పండితులు మురళీధర్ శర్మ అయ్యా గారు, గురు స్వామి ఆడెపు లక్ష్మి నారాయణ వేద మంత్రాలతో, శరణలతో భక్తులకు భక్తి పెరిగేలా పూజలు నిర్వహించారు. భక్తులకు కనువింపు కలిగేలా ప్రత్యేకమైన అందమైన పుష్పలతో స్వామి వారిని అలంకరణ, అభిషేకలు చేసారు.కన్నె స్వాములు, భక్తులు భక్తి తో పరవశించి పోయేలా అందె సదానందం, అమ్మ రాజు, నాగండ్ల రవి కుమార్ భజన బృందం ఆదరగొట్టే స్వామి వారి పాటలు పడి, నృత్యం చేయించారు.మహా పడి పూజకు విచ్చేసిన వారితో అయ్యప్పకు అభిషేకలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తి శ్రద్దలతో అయ్యప్ప భక్తులు స్వామి వారిని వేడుకున్నారు.అనంతరం అందరికి అల్పాహారం పంపిణి చేసారు.ఈ మహా పడి పూజకు బండి చంద్రమౌళి, బండి విక్రమ్ వర్మ వారి కుటుంబ సభ్యులు,వారి బంధువులు,సన్నిహితులు,నాయకులు,అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు,భక్తులు ఆలయం కమిటీ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు



**రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**జిల్లాలో అక్రమ మద్యంపై నిఘా ఉంచి 98 కేసులలో 1525 లీటర్ల మద్యం సీజ్**

**జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఎన్నికల నియమావళి ని పకడ్బందీగా అమలు చేసి కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వివరిస్తూ.....ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే అక్రమ మద్యం విక్రయం,రవాణాపై నిఘా ఉంచి ఆకస్మిక దాడులు నిర్వహించి 98 కేసుల్లో 1525 లీటర్ల అక్రమ మద్యంను సీజ్, రూ. 23,28,500 నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నవారు,గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని,పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ స్వేచ్ఛాయుత,శాంతియుత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## మాడుగులపల్లి మండలంలో

# రెండో విడత స్థానిక సంస్థల ఫలితాలు

వాస్తవం : మాడుగులపల్లి

నల్లగొండ జిల్లా మాడుగుల పల్లి మండలం మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ఫలితాలుస్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండో విడత ఎన్నికలు ఆదివారం రోజు ప్రశాంతంగా ముగిసాయి అందులో కాంగ్రెస్ 11 స్థానాల్లో గెలుపొందగా బిఆర్ఎస్ 9 స్థానాలు ఒక స్థానానికి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు ఐదు గ్రామపంచాయతీలు కాంగ్రెస్ ఏకగ్రీవం అయినవి 1)మాడుగులపల్లి బీ కాంగ్రెస్,2) కుక్కడం బీ బిఆర్ఎస్ 3) గండ్రవానిగూడెం బీ బిఆర్ఎస్, 4) ఇసుకబాయిగూడెం బీ కాంగ్రెస్5) తోపుచర్ల బీ బిఆర్ఎస్ 6) సీత్య తండబీ బిఆర్ఎస్7) బొమ్మకల్ బీ కాంగ్రెస్8) కల్వలపాలెం బీ కాంగ్రెస్9) భీమనపల్లిబీ స్వతంత్రం 10) పాములపాడు బీ కాంగ్రెస్11)చిరుమర్తి బీ బిఆర్ఎస్ 12) ఆగ మోత్కూర్ బీ కాంగ్రెస్13) గుర్రప్పగూడెం బీ కాంగ్రెస్14) పూసలపాడు బీ కాంగ్రెస్15) గారకుంటపాలెం బీ బిఆర్ఎస్ 16) కన్నెకల్ బీ బిఆర్ఎస్17) ధర్మపురం బీ కాంగ్రెస్18)గోపాలపురం బీ బిఆర్ఎస్ 19)మాచనపల్లి కాంగ్రెస్20) కేశవపురం బీ బిఆర్ఎస్21) నారాయణపురం కాంగ్రెస్ ఏకగ్రీవం అయిన గామ పంచాయతీలు1) చెరువుపల్లి కాంగ్రెస్ 2) కొత్తగూడెం కాంగ్రెస్ 3) దాచారం కాంగ్రెస్ 4) గజలాపురం కాంగ్రెస్5) పోరెడ్డి గూడెం కాంగ్రెస్

# వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి



వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 191 శ్రీనివాస్ నగర్ కాలనీలో గతవారం హైడ్రా 10 ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించి పెన్సింగ్ వేయడం జరిగిందని, ఈ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఉపయోగపడడమే కాకుండా ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి బిజెపి నాయకులు ఆకుల సతీష్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా. ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 191, శ్రీనివాస్ నగర్ కాలనీ, నిజాంపేట్ నందు ప్రభుత్వ భూమి 10 ఎకరాలు 11/12/2025 న హైడ్రాధికారులు ఆక్రమణలు తొలగించి చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ పైన పలుమార్లు కలెక్టర్ ఎమ్మార్వో,హైడ్రా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి భవిష్యత్తులో ఆక్రమణకు గురికాకుండా ఉండాలంటే ఈ ప్రభుత్వ భూమి చుట్టూ వాకింగ్ ట్రాక్ వేయడం వల్ల ప్రజలకి ఉపయోగంగా ఉండటమే కాకుండా,ప్రభుత్వ భూమి మరొకసారి ఆక్రమణకు గురి కాకుండా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చందు,అరుణ్ రావు,మాధవరావుపాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో

# అయ్యప్ప ఆభరణాలు ఊరేగింపు

## భక్తి పారవశ్యంలో మునిగిన భక్తులు



వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి భక్తిశ్రద్ధలతో శ్రీ అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు జరిగింది.హరిహరన్ సన్నిధానం ఆధ్వర్యంలో పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది .భక్తి పాటలు భజన పాటల తో జోగి పేట పట్టణ పురవీధులు దదరిల్లిపోయాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పునీతులయ్యారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఇందులో 300 మంది భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# విలేకరులు కార్మికులే బానిసలు కాదు

**జర్నలిజం ముసుగులో శ్రమ దోపిడీ సరికాదు**
**డా.మార్షల్ దుర్గం నగేష్**

**వాస్తవం : మంథని**



మీడియారంగం,జర్నలిజం ముసుగులో విలేకరులపై బహిరంగ శ్రమదోపిడీకి వేదికగా మారిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ఖండించారు.విలేకరుల చెమటతో యజమాన్యాలు లగ్జరీ సామ్రాజ్యాలు నిర్మించుకుంటున్నాయని,అదే సమయంలో విలేకరులు కనీస గౌరవం,భద్రత లేకుండా జీవించాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు.జర్నలిస్ట్ సూర్యప్రసాద్,రాజేష్ కుమార్ చేసిన"ఇది జర్నలిజం కాదుబహిరంగ దోపిడీ"అన్న వ్యాఖ్యలు నేటి మీడియా వాస్తవానికి అద్దం పడుతున్నాయని అన్నారు.ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పనిచేసే విలేకరులకు నియామక పత్రాలు,పీఎఫ్,ఈఎస్ఐ,బీమా వంటి మౌలిక హక్కులు కూడా లేవని పేర్కొన్నారు.వేజ్ బోర్డు సిఫార్సులు,కార్మిక చట్టాలను అమలు చేయకుండా యజమాన్యాలు తప్పించుకుంటున్నాయని ఆరోపించారు.ఇది కేవలం జర్నలిస్టుల సమస్య కాదు, ప్రజాస్వామ్యానికి ముప్పు అని హెచ్చరించారు.ప్రతి విలేకరిని కార్మికుడిగా గుర్తించి,నియామక పత్రాలు ఇవ్వాలని,కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని,వృద్ధ జర్నలిస్టులకు పింఛన్,సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.లేకపోతే విలేకరుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సమతా సైనిక దళ్ ముందుంటుందని స్పష్టంచేశారు.

# కార్మికులకు అండ సిఐటియు జెండా

**సిఐటియు జెండా ఆవిష్కరణ జిల్లా ఉపాధ్యక్షులు**
**బండ్ల స్వామి దంపతుల**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



కార్మికులకు అండ సిఐటియు జెండా అని అఖిల భారత సిఐటియు జాతీయ మహాసభల జయప్రదం కొరకై సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి కార్మికుడి ఇంటిపై సిఐటియు జెండా కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ లోని బండ్ల స్వామి నివాసం మణికేశ్వర నిలయం పై జండా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి మనోహరి దంపతులు జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో ఈ నెల డిసెంబర్ 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని ఈ మహాసభల జయప్రదం కొరకు ప్రతి కార్మికుడి ఇంటిపై సిఐటియు జెండా ఆవిష్కరణ చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఈ పిలుపును జయప్రదం చేయడంలో కార్మిక వర్గం ఉత్సాహంగా పాల్గొంటుందని అన్నారు. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడెల రద్దు కై, స్కీం వర్కర్లకు అసంఘటిత రంగ కార్మికులకు ప్రతి కార్మికుని కి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఉండేలా జీవోల సవరణ చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వాటిని సాధించే దిశగా సిఐటియు అఖిల భారత మహాసభలో నిర్ణయాలు తీసుకుంటారని వాటి అమలుకై పోరాటాలలో సిఐటియు తో కార్మిక వర్గం కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**వినతపత్రాలను అందజేసిన**

## కార్పొరేటర్ సి. ఎన్. రెడ్డి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో భాగంగా,డివిజన్‌లోని ప్రజా ప్రతినిధుల నుంచి అభ్యంతరాలు ఫిర్యాదులను స్వీకరించి,వాటికి సంబంధించిన వినతి పత్రాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత స్థాయి అధికారులకు, మేయర్ గద్వాల విజయలక్ష్మి కి అందజేశారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి.

## బిఆర్ ఎస్ పార్టీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన మాందాల శారద- అబ్రహం, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన అనపర్తి నరేష్, వార్డు సభ్యులను సోమవారం సిరిసిల్లలో మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ్మారావు లు సన్మానించారు. అలాగే చందుర్తి మండలంలోని బిఆర్ ఎస్ పార్టీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈర్లపల్లి రాజు,దప్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచి అభ్యర్థి మేడారం వీరు పాల్

**వాస్తవం : అంతర్గాం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలో మేడారం సర్పంచ్ అభ్యర్థిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీ రికార్డు సృష్టించి మేడారం గ్రామం సర్పంచి అభ్యర్థి మేడారం గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాలు మాట్లాడుతూ ఇది నా గెలుపు కాదని, ఇది నా గ్రామ ప్రజల గెలిపినని నాపై నమ్మకంతో నన్ను ఆదరించి అభిమానించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సర్పంచ్ అభ్యర్థిగా నాడు నేడు నాడు ఎ సర్పంచ్ అభ్యర్థి సాధించని మెజార్టీ నాకిచ్చి అత్యధిక మెజార్టీ2690వేల మెజారిటీ తో నాన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని తెలుపుతూ, సర్పంచ్ గా గెలువకముందు మీ దళిత వాడలోని సమస్యలను నెరవేరుస్తానని మీ దళిత వాడలోని సమస్యలను తెలుసుకుని మీ సమస్యను పరిష్కారం చేస్తాను మాట ఇవ్వడం జరిగింది. అనంతరం నా కుటుంబం కాదు ముఖ్యం నన్ను గెలిపించిన టువంటి నా ప్రజలే నా కుటుంబం అంటూ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందడంతో కాలినడకతో దళిత వాడలో ప్రవేశించి ప్రతి గడగడప తిరుగుతూ ప్రజల ఆశీర్వాదాలు పొందడం జరిగింది. దీనికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువలు, భోగ్యాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే గెలిచిన మరుసటి రోజు మంత్రి లక్ష్మణ్ కుమార్ రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ క్యాంప్ ఆఫీసులో కలిసి వారి ఆశీర్వాదం తీసుకొని మా గ్రామ అభివృద్ధి కోసం మీరు తప్పకుండా నిధులు కేటాయించి మా గ్రామాన్ని పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా తెలంగాణలోనే మేడారం సమ్మక్క సారలమ్మ గ్రామం అంటే ప్రతినోట వినపడే విధంగా చేయాలని వారిని మేడారం గ్రామ సర్పంచి అభ్యర్థి మేడారం వీర్ పాల్ ( బ్రాహ్మి ) వారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంధకారంలో గంగాపురి చౌరస్తా

### లైట్లు వెలుగక చీకట్లో ప్రయాణికుల పాట్లు




వాస్తవం : మంథని

మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గంగపురి స్టేజి చౌరస్తాతో పాటు గ్రామంలోని కొన్ని వీధులు అంధకారంలో మగ్గుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మునిసిపాలిటీ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంగాపురి చౌరస్తాలో లైట్లు లేకపోవడంతో రాత్రిపూట వచ్చి పోయే ప్రయాణికులు ఇబ్బందులు ప డుతున్నారని అన్నారు. జనావాసాలకు దూరంగా ఉన్న ఫ్యూజ్ కట్ అవుట్ ఆన్ ఆఫ్ మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి



వాస్తవం : ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బస్తీ దావాఖాన గల్లి, బొడ్రాయి లైన్ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాలో డ్రైనేజీ నీరు కలిసిరావడం తో తీవ్రమైన సమస్య నెలకొంది. గత 20 రోజులుగా ఈ సమస్యను అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్నారు. కలుషిత నీటి వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉన్నది. స్థానిక ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావడంతో, వాటర్ బోర్డ్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు స్వీకరించిన అనంతరం, సంబంధిత ప్రాంతాల్లోని నీటి పైప్ లైన్లలో లీకేజీలను పూర్తిగా పరిశీలించి, డ్రైనేజీ కలుషిత సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపెల్లి రవీందర్, ముదిరాజ్ పిట్టల నరేష్ ముదిరాజ్, ఈరెళ్ళి రవీందర్ రెడ్డి, కొంపెల్లి రాజ్ కుమార్, తిరుమలేష్, పొట్టోలు రాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భీమా కోరేగావ్ శౌర్య విజయ్ దివస్‌కు హాజరుకావాలి

### రాష్ట్ర సమతా సైనికులకు మార్షల్ దుర్గం నగేష్ పిలుపు

వాస్తవం : గోదావరిఖని

1,2026న హైదరాబాదులో నిర్వహించనున్న భీమా కోరేగావ్ శౌర్య విజయ్ దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్షల్ దుర్గం నగేష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ బోధించిన ఎడ్యుకేట్- ఎజిటేట్ - ఆర్గనైజ్ నినాదాన్ని కార్యరూపంలో చూపించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు డా.బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్‌పాస్ట్ నిర్వహించి, అనంతరం నివాళులర్పిస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం 'నేషనాలిటీ ఇండియన్స్ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం దేవనాం ప్రియదర్శిని సమ్రాట్ అశోక అవార్డు ప్రదానోత్సవం, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో రాష్ట్రంలోని ప్రతి సమతా సైనికుడు, అంబేద్కర్ వాదులు, బుద్ధిష్టులు, బహుజన నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మార్షల్ దుర్గం నగేష్ కోరారు. భీమా కోరేగావ్ శౌర్య స్ఫూర్తిని తెలంగాణ అంతటా చాటేలా సమైక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.



# బేడ్డల ప్రవీణ్ గెలుపే లక్ష్యంగా గ్రామస్తుల ప్రచారం

### సర్పంచ్‌కి పోటీచేసిన అభ్యర్థులు సైతం ప్రవీణ్ వైపు ప్రచారం

వాస్తవం, ఎండపల్లి :

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఎన్నికల సెగ మొదలైంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థులు హోరా హోరిగా ప్రచారాని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అయినా బేడ్డల ప్రవీణ్ పక్షాన గ్రామస్తులు స్వచ్ఛందంగా విధులలో ప్రచారం చేస్తూ భారీ మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ సారి సర్పంచ్ యువతకి అవకాశం ఇవ్వాలని గ్రామ అభివృద్ధిలో తోడ్పాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థి బెడ్డల ప్రవీణ్ మాట్లాడుతూ... సర్పంచ్ గా తననే ఓటు వేసి భారీ మెజారిటీతో ఎన్నుకోవాలని గ్రామానికి అవసరం అయినా సదుపాయలను కల్పిస్తానని పలు హామీలతో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సమస్యలను కళ్ళముందు చూసానని ప్రతి సమస్య పరిష్కరించే దిశగా ముందుంటానని తెలిపారు. పడకల్ సర్పంచ్ కి పోటీచేసిన అభ్యర్థులు సైతం ప్రవీణ్ వైపు ప్రచారం చేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి మాది హామీ అంటూ వినూత్న ప్రచారంచేశారు. ఎన్నికల్లో ప్రవీణ్ కత్తెర గుర్తు పైన తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.






# జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్లు న్యాయంగా అమలు చేయాలి

### డిప్యూటీ కమిషనర్లకు మహా ఎమ్మార్పీఎస్ వినతి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 24 వార్డులకు ఎస్సీ ఉపకులాల వారీగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సి

కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ 25,26 పరిధిలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్లను న్యాయంగా అమలు చేయాలని మహా ఎమ్మార్పీఎస్ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ. కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక ఉద్యమ నమస్కారాలతో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఏర్పడి ఇప్పటికే 20 సంవత్సరాలు కాగా, జిహెచ్ఎంసిలో విలీనమై 15 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. అప్పట్లో ఈ నియోజకవర్గంలో 8 డివిజన్లు ఉన్నప్పటికీ, ఎస్సీ వర్గాలకు ఒక్క సీటు కూడా రిజర్వ్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా 2025లో జరిగిన వార్డు డెలిమిటేషన్ అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం 24 వార్డులు ఏర్పడ్డాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ అమలులో ఉన్న నేపథ్యంలో, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఈ నిబంధనను కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్లను మాల, మాదిగ తదితర ఉపకులాల వారీగా అమలు చేసి, ఎస్సీ సమాజానికి నిజమైన సామాజిక న్యాయం కల్పించాలని కోరారు. దశాబ్దాలుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల సామాజిక, రాజకీయంగా వెనుకబాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ఈ సారి జరిగే జిహెచ్ఎంసి ఎన్నికల్లో రిజర్వేషన్ విధానాన్ని పారదర్శకంగా, సముచితంగా అమలు చేసి, ఎస్సీ వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని అధికారులను కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎస్సీ జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, గతంలో న్యాయం జరగలేదని, ఇకపై అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ముత్యపాగ శ్రీశైలం మాదిగ తెలిపారు. ఈ అంశంపై డిప్యూటీ కమిషనర్లు సానుకూల నిర్ణయం తీసుకొని, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు తగిన రిజర్వేషన్లు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# సిఐటియు అఖిల భారత 18 వ మహాసభలను విజయవంతం చేద్దాం

**కార్మిక చట్టాలు , హక్కులను కాపాడుకోవడం కోసం**
**కార్మిక వర్గం సన్నద్ధం కావాలి**
**సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపు**
**సిఐటియు జెండా ఆవిష్కరణ**

**వాస్తవం : సిరిసిల్ల**



ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత 18 వ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తూ ఈ నెల 15 న ప్రతి సిఐటియు నాయకులు, కార్యకర్తలు వారి ఇండ్ల మీద, కార్యాలయాల వద్ద సిఐటియు జెండాలను ఎగుర వేయాలని సిఐటియు అఖిలభారత, రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బివైనగర్ కామ్రేడ్ అమృత లాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయం ముందు సిఐటియు సీనియర్ నాయకులు తన్నీరు లక్షిరాజం చేతులమీదుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ.... కార్మిక వర్గ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక హక్కుల సారధి - పోరాటాల వారధి సిఐటియు అఖిలభారత 18 వ మహాసభలు డిసెంబర్ - 31 నుండి 2026 జనవరి - 4 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం నగరంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలు విజయవంతం కావాలని, సిఐటియు అఖిలభారత, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయం ముందు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి బడా కార్పొరేట్లు పెట్టుబడుదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని మండిపడ్డారు. కార్మిక చట్టాల హక్కుల రక్షణ కోసం సిఐటియు అఖిలభారత మహాసభలలో ఉద్యమ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని పిలుపు నిచ్చారు.

# గుర్రపు డెక్క నివారణకు కార్పొరేటర్ చర్యలు



**వాస్తవం : ఉప్పల్**

నాచారం డివిజన్‌లో దోమలు విపరీతంగా పెరగడంతో,కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సోమవారం ఎంటమాలజీ సిబ్బందితో హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ,హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిందని ఈ మధ్య కాలంలో దోమలు చాలా పెరిగాయని తక్షణమే గుర్రపు డెక్క తొలగించే మిషన్ ఏర్పాటు చేసి గుర్రపు డెక్క పూర్తిగా తొలగించాలని,ఎస్ఈ ఎంటమాలజీ మాధవరెడ్డినికి ఫోన్‌లో కార్పొరేటర్ సూచించామని తెలిపారు. ఈ విషయమై ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టర్స్ మిషన్ తెప్పిస్తామని, ఎస్ఈ ఎంటమాలజీ మాధవరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ, బిఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్,చంద్రశేఖర్, దాసరి కర్ణ,మక్బూల్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు**

**శంకరపట్నం : వాస్తవం**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు. మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, మంచి నీరు,విద్యుత్ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినప్పుడు వారి అభిమానాన్ని చూరగొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో లబ్ధిపొందడం వల్లనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంగట్టారన్నారు. ఇదే హవా మూడో విడత ఎన్నికల్లోనూ కొనసాగుతోందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండని, అందుకే పలు గ్రామాల్లో ఇద్దరు,ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ పడ్డారని, ఈ కారణంగానే ఆయా గ్రామాల్లో గెలుపు చేజారిపోయిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, మానకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, గట్టు తిరుపతి గౌడ్, కుంట రాజేందర్ రెడ్డి, ఊకంటి మధుకర్, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, మధుకర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, కవ్వ పద్మ, పద్మ, నేరేళ్ల విజయ్ గౌడ్, ఎస్.రమేశ్,నవీన్ రెడ్డి, బుర్ర శ్రీధర్, రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, హరీష్, మీస సత్యనారాయణ,పాకాల వందన, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# వానరానికి అంత్యక్రియలు

**వాస్తవం : సిరిసిల్ల**



సిరిసిల్లలోని గాంధీనగర్ హెచ్ డిఎఫ్ సి బ్యాంకు ఎనకల ఎయిర్ టెల్ టవర్ దగ్గర వానరం సోమవా రం సాయంత్రం విద్యుత్తు షాక్‌తో మరణించింది. వానరం మృతదేహాన్ని ఎవరు పట్టిం చుకోలేదు. అటు గా వెళుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి భాస్కర్ చూసి వా నరం మృతదేహాన్ని వాగులో మానవ రూపంలో సం ప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహించి ఖననం చేశా రు. ఈ కార్యక్రమంలో బైరగోని శ్రీనివాస్,షేక్ జహీర్. ఎదుల్ల భద్ర,చిలుక నర్సింలు పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# రోడ్డు మధ్య సిమెంట్ కాలువ ఎప్పుడు పూర్తయితుందో?





ప్రకృతి ప్రేమికుడు సామాజిక నాయకుడు
కోల రవీందర్ ముదిరాజ్
వాస్తవం ఆర్ సి : కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం చౌరస్తా ఎచ్ ఎన్ హోటల్ ముందు చాలా రోజులనుండి సిమెంట్ కాలువ పనులు జరుగుతున్నాయి, ఇప్పటికి 70 శాతం మాత్రమే పూర్తి అయ్యింది దీని వల్ల ప్రజలకు,వాహన దారులకు తీవ్ర ఇబ్బంది అవుతున్న ప్రభుత్వం ఎప్పటి కీ పూర్తి చేస్తుందో అర్థం అవ్వక ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బంది,సాయంత్రం ఉదయం వాహనాలు వెళ్లా లంటే భయపడుతున్నారు అందులో పడి దెబ్బలు కూడా తగిన సందర్భాలు ఉన్నాయి, కావున అది పూర్తి చేసిన ట్లయితే విద్యార్థులకు ఉద్యోగులకు మరియు పోలీసు లకు కూడా పని తగ్గుతుందని దీనివల్ల రవాణా వాహ నాలు వెళ్లడానికి గంటల తరబడి ఈ చౌరస్తాలో వేట్ చేయడం వల్ల చాలా సమయం వృధా అవుతుందని, ఈ నిర్మాణం ఆగిపోవడంతో ద్విచక్ర వాహనాలు పడి గాయాలు కూడా జరుగుతున్నాయని ప్రజావాణిలో ఫి ర్యాదు చేయడం జరిగింది,దీని పై స్పందిస్తూ త్వరగా పూర్తిచేస్తామని ఈ నెల ఆఖరిలోపు పూర్తి చేయనిచో మట్టితో పూడ్చి వాహనాలు వెళ్ళే విధంగా చేస్తామని, గాజులరామారం డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

## తడోబా అడవుల నుంచి వచ్చిన పులి మేడిపల్లి

# ఓసీపీ4లో సంచారం



వాస్తవం : ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్

మహారాష్ట్ర తడోబా అడవుల నుంచి జత కోసం బయ లుదేరిన పులి, శ్రీ రాంపూర్ మీదుగా మేడిపల్లి ఓసీపీ4 ప్రాంతానికి చేరుకున్నట్లు ఫారెస్ట్ అ ధికారులు నిర్ధారిం చారు.నిన్న నిర్వ హించిన గాలింపుల్లో లింగాపూర్ పంప్ హౌస్ సమీపంలో పులికి సం బంధించిన తాజా పాద ముద్రలు లభ్యమయ్యాయి. మేడిపల్లి ఓసీపీ4 ఉపరితల గని నుంచి లింగాపూర్ వరకు దట్టంగా పెరిగిన పొద ల్లో పులి సంచరిస్తూ, అక్కడి వన్యప్రా ణులను వేటాడు తూ జత కోసం తిరుగుతున్నట్లు సమాచారం.ఈ నేప థ్యంలో గంగానగర్,మేడిపల్లి, లింగా పూర్,పాములపేట ప్రాంతాల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధి కారులు హెచ్చరించారు. అనవ సరంగా అడవులు, పొదల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# నూతన సర్పంచ్‌కి సన్మానం



శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలం ధర్మారం గ్రామ నూతన సర్ప ంచ్ గా ఎన్నికైన చింతిరెడ్డి పద్మను మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవ్వ పద్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190




## భూ భారతిపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష

ఆర్ డిఓలు,తహసీల్దార్‌లతో సమావేశం



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాల యంలో భూ భారతి అమలుపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓ లు, తహసీల్దార్ లతో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం నిర్వహించారు. భూ భారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, ప్రభుత్వ భూములు, అసైన్ మెంట్ భూముల స్థితిగతులపై ఆరా తీశారు.ఈ సంద ర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మా ట్లాడుతూ.భూ భారతి లో ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్ మెంట్ భూముల వివరాలు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ మేరకు ఒక ప్రణాళిక ప్రకారం కస రత్తు చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమీక్షలో ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు,రాధా బాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత,పర్యవేక్షకులు వేణు,సురేష్, ఆయా మండలాల తహసీల్దార్‌లు, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



శంకరపట్నం : వాస్తవం

నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. శంకర పట్నం మండలం లో నీ మెట్ పల్లి గ్రామంలో గెలుపొందిన సర్పంచ్ కొ య్యడ కుమార్ యాదవ్,వార్డు సభ్యురాలు ఉమను శా లువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నా యకులు బాకరపు రమేష్, అనిత పాల్గొన్నారు.

కాటారం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన

## అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ని ఎంపీడీవో కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ విజ యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహ ణకు చేసిన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు.పోస్టల్ బ్యాలెట్ విభాగాన్ని కూడా పరిశీలించిన అడిషనల్ క లెక్టర్, ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలె త్తకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పార దర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చే పట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవోవీరస్వామి ఆర్వోలు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కటకం హర్షవర్ధన్

# కరాటే పయనంలో తొలి విజయం



**మాస్టర్ బొంకూరి అరుణ మార్గదర్శనం**

**కాంస్య పతకంతో మొదలైన 'భవిష్యత్తు ఛాంపియన్' ప్రయాణం**

**వాస్తవం : తుంగతుర్తి**

కరాటేలో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలనే లక్ష్యంతో ఉన్న చిన్నారి కటకం హర్షవర్ధన్ తన పయనంలో మొట్టమొదటి ముఖ్యమైన విజయాన్ని నమోదు చేశాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న హర్షవర్ధన్, ఇటీవల జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అండర్-నైన్ విభాగంలో కాంస్య పతకం సాధిం చి సత్తా చాటాడు.

**మాస్టర్ బొంకూరి అరుణ మార్గదర్శనం**

హర్షవర్ధన్‌కు శిక్షణ ఇస్తున్న కరాటే మా స్టర్ బొంకూరి అరుణ సోమవారం విలే కరులతో మాట్లాడుతూ, తమ విద్యార్థి సాధించిన ఈ విజయం తమ మార్గదర్శ నం సక్రమంగా ఉందని నిరూపించిం దని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో తమ శిక్షణ కేంద్రం నుంచి పాల్గొన్న ఎని మిది మంది విద్యార్థుల్లో ముగ్గురు అర్హత సాధించగా, అందులో హర్షవర్ధన్ తన అద్భుతమైన టెక్నిక్ మరియు పట్టుదల ను ఉపయోగించి తృతీయ బహుమతి పొందినట్లు వివరించారు. ఈ విజ యం భవిష్యత్తులో అతను పెద్ద టోర్నమెంట్ లలో పాల్గొని మెడల్స్ సాధించడానికి పునాదిగా ఉంటుందని మాస్టర్ ఆశాభా వం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, ఇతర సిబ్బంది హర్షవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి చదువుతో పాటు క్రీడలలో కూడా రాణిం చడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశా రు. కటకం హర్షవర్ధన్ విజయం వెంపటి పాఠశాలకు మరియు తుంగతుర్తి ప్రాంతా నికి గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం

**పార్టీ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకోండి**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**

**వాస్తవం పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి మండలం నిట్టూరు, పెద్దకల్వల, అప్పన్నపేట గ్రామాల్లో గ్రామ పంచాయ తీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ బలపరి చిన అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్ర చారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లా డుతూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ తోనే పల్లెల ప్రగతి సాధ్యమవుతుందని, గ్రా మాల్లో మౌలిక సదుపాయాలతో పాటు





అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించా లని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభి వృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నా రు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాల ను మరింత అభివృద్ధి చేయవచ్చని, దే శంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పా ర్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొం టూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్ర మాలను ముందుకు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజ లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# బాలు పాట అజరామరం

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- రవీంద్రభారతిలో బాలు విగ్రహావిష్కరణ
- సంగీతానికి ప్రాంతీయ భేదం లేదు : దుద్దిళ్ల
- నాన్న రాజకీయాలకు అతీతం: ఎస్పీ చరణ్



**"ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన ప్రతి పాటా, ప్రతి రాగం ఒక భావ జలపాతం. ఆయన గొంతులో నవరసాలు నాట్యమాడేవి. బాలు పాట ఎంత గొప్పదో, ఆయన వ్యక్తిత్వం అంతకన్నా మధురమైంది" అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. "బాలు జీవితం సినీసంగీత చరిత్రలో ఓ మైలురాయి" అని అభివర్ణించారు. ఘంటసాల, బాలు ద్వయం తెలుగు పాటకు పట్టాభిషేకం చేశారని కీర్తించారు. తెలుగు పాటను ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టడమేకాక.. తెలుగు సంగీత ప్రపంచానికి స్వర్ణయుగం తెచ్చిన ఘనత ఆ గురుశిష్యుల సొంతమని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ది మ్యూజిక్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో సోమవారం రవీంద్ర భారతి ప్రాంగణంలో వెంకయ్యనాయుడు చేతులమీదగా పద్మవిభూషణ్, గానగంధర్వ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది.**



### అందరివాడు బాలు..దుద్దిళ్ల

**ఒకటి, రెండు కాదు.. 14 భాషల్లో 40వేలకుపైగా పాటలు పాడి, సంగీత ప్రపంచంలోనే రారాజుగా నిలిచిన అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచ స్థాయి ప్రతిభామూర్తిని సమున్నతంగా గౌరవించుకోవడంలో భాగంగా కళలను ప్రోత్సహించే రవీంద్రభారతి ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం బాలు విగ్రహావిష్కరణను నిర్వహిస్తోందని చెప్పారు.**





**హైదరాబాద్, డిసెంబరు 15 :** "ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన ప్రతి పాటా, ప్రతి రాగం ఒక భావ జలపాతం. ఆయన గొంతులో నవరసాలు నాట్యమాడేవి. బాలు పాట ఎంత గొప్పదో, ఆయన వ్యక్తిత్వం అంతకన్నా మధురమైంది" అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. "బాలు జీవితం సినీసంగీత చరిత్రలో ఓ మైలురాయి" అని అభివర్ణించారు. ఘంటసాల, బాలు ద్వయం తెలుగు పాటకు పట్టాభిషేకం చేశారని కీర్తించారు. తెలుగు పాటను ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టడమేకాక.. తెలుగు సంగీత ప్రపంచానికి స్వర్ణయుగం తెచ్చిన ఘనత ఆ గురుశిష్యుల సొంతమని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ది మ్యూజిక్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో సోమవారం రవీంద్ర భారతి ప్రాంగణంలో వెంకయ్యనాయుడు చేతులమీదగా పద్మవిభూషణ్, గానగంధర్వ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ఈ విగ్రహాన్ని చూస్తుంటే నిండైన తెలుగుతనం మూర్తీభవించిన బాలు రూపం కళ్లముందు సాక్షాత్కరించినట్టుంది' అని ఆనందం వ్యక్తంచేశారు. బాలు పాట అజరామరమని కొనియాడారు. స్వర సారభౌమత్వానికి నిలువెత్తు నిదర్శనమైన బాలుతో తనది ఆత్మీయానుబంధమని వెంకయ్య గుర్తుచేసుకున్నారు. బాలు తండ్రి సాంబమూర్తి నెల్లూరులో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించేవారని చెబుతూ.. 'అప్పుడు నేను నెల్లూరివాడిని. ఇప్పుడు ఇక్కడే ఉంటున్నాను కనుక తెలంగాణ వాడిని. బహుశా! కన్నుమూసేది కూడా ఇక్కడేనేమో' అంటూ వెంకయ్యనాయుడు ఉద్వేగ భరితంగా మాట్లాడారు.

**అందరివాడు బాలు..**

ఒకటి, రెండు కాదు.. 14 భాషల్లో 40వేలకుపైగా పాటలు పాడి, సంగీత ప్రపంచంలోనే రారాజుగా నిలిచిన అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచ స్థాయి ప్రతిభామూర్తిని సమున్నతంగా గౌరవించుకోవడంలో భాగంగా కళలను ప్రోత్సహించే రవీంద్ర భారతి ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం బాలు విగ్రహావిష్కరణను నిర్వహిస్తోందని చెప్పారు. ఢిల్లీలో ముఖ్యమైన సమావేశాల వల్ల సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎన్నికల వల్ల మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సభకు హాజరు కాలేకపోయాని శ్రీధర్ బాబు తెలిపారు. సంగీతానికి జాతీయత, భాష, ప్రాంతం వంటి భేదాలు లేవని నొక్కి చెప్పారు. హైదరాబాద్ వేదికగా ఎన్నో వందల పాటలు పాడి, ఈ ప్రాంత కీర్తిని ప్రపంచానికి చాటడంలో ప్రముఖ పాత్ర వహించిన బాలు సేవలను.. ఈ విగ్రహం భావితరాలకు గుర్తుచేస్తుందన్నారు. ఇక.. బాలు విగ్రహావిష్కరణ తెలుగు ప్రజలందరికీ గొప్ప గౌరవమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హర్షం వ్యక్తం చేశారు. బాలు విగ్రహావిష్కరణకు పూర్తిసహాయ సహకారాలు అందించిన తెలంగాణ సాంస్కృతిక శాఖ కృషి ప్రత్యేకమైంది అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అభినందించారు. "బాలు పాట మధురం.. మాట ఆత్మీయం.. మనసు లాలిత్యం... సంస్కారం ఆచరణీయం" అని శాంతాబయోటెక్ వ్యవస్థాపకుడు వరప్రసాద్ రెడ్డి భావయుక్తంగా వివరించారు. బాలు కుమారుడు ఎస్పీ చరణ్ మాట్లాడుతూ.. "మా నాన్న ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగానే మెలిగారు. వీళ్లు ఆత్మీయులు - వాళ్లు మిత్రులు అనికాకుండా అందరినీ తనవాళ్లుగా భావించారు" అంటూ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం భార్య సావిత్రి, శుభలేఖ సుధాకర్, ఎస్పీ శైలజ దంపతులు, ఇతర కుటుంబ సభ్యులు, బాలు విగ్రహావిష్కరణకు కృషిచేసిన లోక్‌సభ సభ్యుడు మల్లు రవి సోదరుడు మల్లు ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

**ఎలాంటి ఆటంకం కలగకుండా..**

రవీంద్రభారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. విగ్రహ ఏర్పాటును కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం తలెత్తకుండా సభా ప్రాంగణంలో సోమవారం ఉదయం నుంచే అడుగడుగునా పోలీసులు మోహరించారు. పాసులు, గుర్తింపు కార్డులున్న వ్యక్తులను మాత్రమే ప్రాంగణంలోకి అనుమతించారు. కాగా.. బాలు విగ్రహావిష్కరణను వ్యతిరేకిస్తూ లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ జేఏసీ ప్రతినిధులు నిరసన తెలిపారు.

**నాలుగేళ్ల ప్రయత్నమిది..**

ఎస్పీ బాలు విగ్రహం నెలకొల్పాలన్న సంకల్పంతో ది మ్యూజిక్ గ్రూపు సభ్యులు నాలుగేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. అది ఇప్పుడు ఫలించింది. బాలు విగ్రహం నెలకొల్పడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తాము పలు మార్లు కోరినా, పెద్దలు స్పందించలేదని నిర్వాహకుల్లో ఒకరు చెప్పారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి శ్రీధర్ బాబు మద్దతుగా నిలవడంతో పాటు.. మల్లు రవి సోదరుడు మల్లు ప్రసాద్ చొరవ తోడవడంతో బృందమంతా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలసి తమ అభిమతాన్ని వెలడించారు. అందుకు ఆయన.. బాలు విగ్రహావిష్కరణ బాధ్యతను తమ శాఖ నుంచి నిర్వహిస్తానని మాటిచ్చారు. అలా బాలు అభిమానులు తలపెట్టిన విగ్రహ ప్రతిష్ఠను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని నిర్వాహకులు వివరించారు. అందుకు సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

**బాలు మెచ్చిన విగ్రహమే**

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 'శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న' చిత్రంలో 'ఏమి ఈ వింత మోహం' అంటూ తొలి పాట పాడిన ఇదే రోజున (1966, డిసెంబరు 15) ఆయన విగ్రహావిష్కరణ జరగడం విశేషమని కార్యక్రమ వ్యాఖ్యాతలు సుమ, సీనియర్ ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. ఆనాడు ఆ పాట పాడడానికి బాలును సైకిల్‌మీద రికార్డింగ్ స్టూడియోకు తీసుకెళ్లిన ఆయన మిత్రుడు జీవీ మురళీని వక్తలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. బాలు విగ్రహాన్ని తీర్చిదిద్దిన ప్రముఖ శిల్పి వడయార్‌ను కూడా సత్కరించారు. ఒక టన్ను కాంస్యంతో ఏడున్నర అడుగుల ఎత్తులో.. 60ఏళ్ల వయసులో మన గానగంధర్వుడు ఎలా ఉండేవారో ఆ రూపంలో విగ్రహాన్ని తయారుచేసినట్లు వడయార్ తెలిపారు. విగ్రహ తయారీకి సుమారు మూడునెలలు పట్టిందని చెప్పారు. గుంటూరులో ప్రతిష్ఠించిన బాలు విగ్రహన్ని కూడా తానే రూపొందించినట్లు తెలిపారు. "బాలుగారి తల్లిదండ్రులు సాంబమూర్తి, శకుంతలమ్మ విగ్రహాలు తయారు చేయించడం కోసంగా రాజమండ్రిలోని మా శిల్పశాలకు ఆ మహనీయుడు 2018-19 మధ్యకాలంలో మూడుసార్లు వచ్చారు. అప్పుడు నేను బాలసుబ్రహ్మణ్యం గారి నిలువెత్తు విగ్రహం డిజైన్‌ను రూపకల్పనచేసి ఆయనకు చూపించాను. చాలా సంతోషించారు. అలా రవీంద్రభారతిలో ఇప్పుడు ప్రతిష్ఠించిన తన విగ్రహాన్ని బాలుగారు ముందే కళ్లారా చూసుకోవడం ఈ ప్రతిమ ప్రత్యేకత" అని శిల్పి వడయార్ చెప్పారు.

# సింక్ హెూల్స్‌తో తుర్కియేలో వ్యవసాయ సంక్షోభం

## ఏటికేడు పెరుగుతూ వస్తున్న ముప్పు

**ఇస్తాంబుల్, డిసెంబర్ :**

తుర్కియేలో ప్రధాన ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందిన గోధుమ ఉత్పత్తి ప్రాంతమైన కొన్యా మైదానం ఇప్పుడు తీవ్ర పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. తుర్కియేలోని మొత్తం వ్యవసాయ భూమిలో 11.2 శాతం (2.6 మిలియన్ హెక్టార్లు) ఈ ప్రాంతంలోనే ఉంది. అయితే ఈ ప్రాంతంలో వందలాది సింక్‌హెూల్స్‌ను (భారీ గోతులు) గుర్తించడంతో అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది జాతీయ ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని భయపడుతున్నారు. తుర్కియే విపత్తుల నిర్వహణ సంస్థ ఏఎఫ్ఏడీ అంచనా ప్రకారం ఈ ప్రాంతంలో 684 సింక్‌హెూల్స్‌ను అధికారికంగా గుర్తించారు.



# శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తులు

## 25 లక్షలు దాటిన సంఖ్య



కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల- మకరవిళక్కు వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.

# రేవంత్‌ది అసమర్థ పాలన

- కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్ర భుత్వ పెద్దలు ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రా ష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజా క్షేత్రంలో కూకటి వేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతక న్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపె ట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవక పోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజా గ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు. కాంగ్రెస్ అంటే అభ॰యహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలి పోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెం డేళ్లుగా కాం గ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుం భకోణాలపై అనునిత్యం బీఆర్ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుం డెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమా జానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంద హస్తాల నుంచి విడిపించే ఈ పోరా టాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరో సానిచ్చారు.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

## 100కుపైగా విమానాలు రద్దు



చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది . దేశ రాజధాని ఢిల్లీ సహా యూపీ, పంజాబ్, జార్కండ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది.ఢిల్లీ -ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టంగా పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఈ కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విమాన, రైలు రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్24 ప్రకారం.. పొగ మంచు కారణంగా సోమవారం ఉదయం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఏకంగా 100కుపైగా విమానాలు రద్దయ్యాయి. సుమారు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరోవైపు లో విజిబిలిటీ కారణంగా దాదాపు 100 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీకి రాకపోకలు సాగించే 90 రైళ్లు సుమారు ఆరు నుంచి ఏడు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి. పొగ మంచు పరిస్థితి నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది. ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి.

# గ్రామీణ ఉపాధిపై కొత్త చట్టం..

## లోక్‌సభకు ప్రతిపాదిత బిల్లు..

**ఢిల్లీ:** గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చిన పథకమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ప్రస్తుతం.. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి, దీని స్థానంలో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు వేసింది. ‘ది వికసిత్ భారత్.. గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ ’ పేరిట నూతన స్కీమ్‌ను ప్రతిపాదిస్తూ.. సంబంధిత బిల్లును లోక్‌సభ కు పంపింది. ఇది ఆమోదం పొందినట్లయితే.. ఎమ్ఎన్ఆర్ఈజీఏ స్థానంలో రానుంది. కొత్త పథకం ప్రకారం.. పని దినాల సంఖ్య 125 రోజులకు పెరగనుంది. గతంలో 100 రోజుల పని మాత్రమే ఉండేది.తొలుత ఈ పథకం 2005లో అమలులోకి వచ్చింది. కాగా అప్పటి యూపీఏ ప్రభుత్వం 2009 అక్టోబర్ 02 నుంచి దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చింది. ఈ పథకం కింద.. ప్రతి గ్రామీణ నిరుపేద కుటుంబానికి ఒక ఆర్థిక ఏడాదిలో 100 రోజుల ఉపాధి పొందే



హక్కు ఉంటుంది. దీని పనితీరును పరిశీలించేందుకు 2022లో ఓ ప్రత్యేక కమిటీని నియమించింది ఎన్డీఏ ప్రభుత్వం.